



# తెహెలా 1

ప్రతి వార్త సంచలనం





హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 257 ఆదివారం 18 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

## హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు

అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు

దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు

షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి

కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ




## నిరసన యాత్రకు ముందు దీప్కేను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు

బెయిల్ ఇచ్చిన మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు

రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశం

ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదని షరతు

కన్నాట్ ప్లేస్‌లో నిరసన యాత్రకు అనుమతి నిరాకరించిన పోలీసులు




## సిద్దిపేట జిల్లాలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తాం



హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును, గ్లాస్ బ్రిడ్జిని, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. – మిగతా2లో

## కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి


ఎల్ నినో ప్రభావం పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆందోళన
విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి
రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత


## గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా.. కానీ నీళ్ల కోసం యుద్ధమే




ఏదుల నుంచి డిండికి నీటిని తరలించడాన్ని అంగీకరించేది లేదన్న అనిరుధ్ రెడ్డి

పాలమూరు నీళ్ల కోసం గురువునైనా ఎదిరిస్తానని వ్యాఖ్య

తనకు పాలమూరు ప్రయోజనాలే ముఖ్యమన్న అనిరుధ్

## మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పై ఉక్కుపాదం

మాదకద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. మాదకద్రవ్యాల పై ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసు కుందని వెల్లడించారు. – మిగతా2లో



## తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ




దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ

గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ

గోదావరి-కావేరి అనుసంధాన ప్రతిపాదనపై హరీశ్‌రావు అభ్యంతరం

తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శ

## దళితులు, గరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం




మోదీ ప్రభుత్వం 13 కోట్ల ఓట్లను తొలగించిందన్న మధు యాష్కీ

'సర్' ప్రక్రియ ద్వారా ఈ తొలగింపు జరిగిందని వెల్లడి

రాజ్యాంగ పరిరక్షణ కోసమే తమ పోరాటమని స్పష్టీకరణ

# కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సిద్దిపేట జిల్లాలోని ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తాం

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును, గ్లాస్ బ్రిడ్జిని, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని.. పట్టణానికి కబడ్డీ అకాడమీతో పాటు స్విమ్మింగ్ పూల్ కూడా మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రాంతానికి మరింత గుర్తింపు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే, 2007లో శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు, సుప్రీంకోర్టు కేసు సమస్యలు తొలగిపోయాయని, ప్రస్తుతం కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ జరుగుతోందని వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని.. సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పంట కాలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రమే కాకుండా.. అవసరాన్ని బట్టి రాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా అందించేలా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రజలందరూ విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు. రాబోయే పంట సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని.. వరి పంటకే పరిమితం కాకుండా నీటి వనరులకు అనుగుణంగా ఇతర పంటలను కూడా సాగు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అర్హులైన పేదలకు ఇళ్లను అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో సాగునీరు, విద్యుత్, పర్యాటకం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పై ఉక్కుపాదం

అందుకోసం ఎన్నో కార్యక్రమాలు, వ్యూహాలను మనం చూడబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు డీజీపీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ఏక్తా దివస్-2026 సందర్భంగా శనివారం ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్ హాజరై, ప్రసంగించారు. ఆరు రోజుల క్రితం వివిధ రాష్ట్రాల్లో ఈ ర్యాలీ ప్రారంభమైందని వెల్లడించారు. ఈ ర్యాలీలో ఐదు రాష్ట్రాల వారు పాల్గొన్నారని అన్నారు.

### నషా ముక్త్ భారత్ థీమ్ పేరుతో ఏక్తా దివస్ ర్యాలీ..

ఐదు రోజుల తర్వాత ఈ ర్యాలీ నేడు హైదరాబాద్ చేరుకుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణ నుంచి ఏడుగురు మోటార్ సైకిల్ ర్యాలీలో జాయిన్ అవుతారని చెప్పారు. అక్టోబర్ 30వ తేదీన ఈ ర్యాలీ గుజరాత్ రాష్ట్రం కెవాడియా చేరుకుంటుందని తెలిపారు. ఆరోజు కెవాడియాలో జరిగే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని అన్నారు. భారతదేశంలో ఎన్నో సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. మనం అందరం భారతీయులమని చాటి చెప్పేందుకే ఈ ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహిస్తున్నామని వివరించారు. నషా ముక్త్ భారత్ థీమ్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

### డ్రగ్స్ దుష్ప్రభావాల పై ఈగల్ ఫోర్స్ ప్రత్యేక దృష్టి..

కాగా, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా నిర్వహించనున్న జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీని డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించడంపై ఈగల్ ఫోర్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా ఆయా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గచ్చిబౌలిలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం చేపట్టారు. మెహదీపట్నం మీదుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఈ ర్యాలీ చేరుకోనుంది. అలాగే, సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించనున్నారు. పటాన్‌చెరు మీదుగా ఐఐటీ కందికి మోటార్‌సైకిల్ ర్యాలీ చేరుకోనుంది. అక్కడి నుంచి కర్ణాటకలోని జహీరాబాద్ ఉమ్దాబాద్ వైపు ర్యాలీ కొనసాగనుంది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈగల్ ఫోర్స్ ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడంపై దృష్టిసారించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజమంతా ఏకం కావాలని ఈగల్ ఫోర్స్ అధికారులు సందేశమిచ్చారు. జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత, మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటమనే అంశాలతో ఈగల్ ఫోర్స్ అధికారులు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నారు.

# తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండి పడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు, పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో తెలంగాణ నీటిని తరలించే ప్రతిపాదనలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. గతంలో గోదావరి-బనకచర్ల, గోదావరి-నల్లమలసాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగలేదని, ఇప్పుడు గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీ నేతలు ఇలాంటి ప్రతిపాదనలు చేయలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఏపీ పాలకులు కొత్త ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి ప్రయో జనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.

# నిరసన యాత్రకు ముందు దీప్కేను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు న్యూఢిల్లీలోని మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించిన న్యాయస్థానం, ఆయన విడుదలకు మార్గం సుగమం చేసింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126, 170 ప్రకారం, ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదన్న షరతుకు ఆయన కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో సీజేపీ తలపెట్టిన 'లెహ్రా దో తిరంగా' నిరసన యాత్రకు ముందు, శుక్రవారం ఢిల్లీ పోలీసులు ఆయనను ముందుజాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126, 170 కింద ఆయన పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నిరసన యాత్రకు ముందు సుమారు 20 మందికి పైగా పోలీసులు దీప్కే నివాసానికి వెళ్లి ఆయనకు రెండు నోటీసులు అందజేశారు. కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం వల్ల తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున అక్కడ నిరసనలు చేపట్టరాదని ఒక నోటీసులో పేర్కొన్నారు. గతంలో సమర్పించిన బాండ్ షరతులను ఉల్లంఘిస్తున్నారని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జారీ చేసిన రెండో నోటీసులో పోలీసులు హెచ్చరించారు. అక్టోబర్ 10న కూడా దీప్కే, ఆయన సహచరులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు ముందుజాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఏడాది పాటు శాంతియుతంగా ఉంటామని హామీ ఇస్తూ, ఒక్కొక్కరు రూ. 50,000 పూచీకత్తు సమర్పించి వారు విడుదలయ్యారు. సీజేపీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో 'లెహ్రా దో తిరంగా' యాత్రను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే, బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నందున, ఢిల్లీ పోలీసులు ఈ యాత్రకు అనుమతి నిరాకరించారు.

## గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా.. కానీ నీళ్ల కోసం యుద్ధమే

జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ గురువైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోసం తన తలనైనా నరుక్కుంటానని... కానీ పాలమూరు ప్రాంత నీటి హక్కుల విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీళ్ల కోసం అవసరమైతే గురువుతోనైనా యుద్ధం చేస్తానని, తన ప్రాంత ప్రయోజనాలే తనకు ముఖ్యమని తేల్చిచెప్పారు. జడ్చర్లలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల మధ్య నీటి కేటాయింపుల వివాదంపై ఆయన తన వైఖరిని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. ముందుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా పాలమూరుకు నీరందించాకే, దిండికి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కేవలం 60 శాతమే పూర్తయ్యా యని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం జేఏసీ తలపెట్టిన జలదీక్షకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రాజెక్టు సాధన కోసం పాలమూరు ఎమ్మెల్యేలంతా ఐక్యంగా పోరాడతామని చెప్పారు. అదే సమయంలో, ప్రతి అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనవసరంగా లక్ష్యంగా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

## దళితులు, గరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం

ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన. తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం దళితులు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలకు చెందినవే ఉన్నాయని అన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దాని పరిరక్షణ కోసమే 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని, దేశ ప్రజల భవిష్యత్తు కోసమని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఈ ఆరోపణలను భారత ఎన్నికల సంఘం గతంలోనే ఖండించింది. 13 కోట్ల ఓట్లను తొలగించారనడం అవాస్తవమని, ముసాయిదా జాబితాల రూపకల్పన సమయంలో 'నివాసం లేనివారు, చిరునామా మారినవారు, మరణించినవారు, డూప్లికేట్' కేటగిరీ కింద గుర్తించిన వారి సంఖ్య మాత్రమే అదని ఈసీ అక్టోబర్ 2న ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ద్వారా మొదటి బ్యాచ్‌లో 50 మందికి, రెండో బ్యాచ్‌లో 100 మంది నిపుణులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది. "ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్", "MGM91" అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్జ్‌మ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. రాంధాని సంస్థ "ఐపైసా" అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించి, దాని ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్‌డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి విదేశాలకు తరలించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.

# సంపాదకీయం

## యూత్ పెట్టే పరీక్షలో మోదీ పాసవుతారా?



హార్దిక్ పటేల్ ఎవరికైనా గుర్తున్నాడా? ఒక దశాబ్దం క్రితం వార్తా పత్రికల ఫ్రంట్ పేజీలలోను, టెలివిజన్ ప్రైమ్--టైమ్ ప్రసారాలలోనూ అతడికి చాలా ప్రాధాన్యం లభించింది. 2015లో గుజరాత్‌లో పాటీదార్ సామాజికుల ఆందోళనకు పటేల్ నాయకత్వం వహించినప్పుడు అతడి వయసు 22 సంవత్సరాలే. హార్దిక్ ర్యాలీలు ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. దానికి గడ్డు పరిస్థితులను సృష్టించాయి. అవి చివరకు 2016లో ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ నిష్క్రమణకు దారితీశాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని సవాల్ చేసిన ఆ యువకుడు ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే! తిరుగుబాటు నుంచి పాలకపక్షం శ్రేణుల్లోకి హార్దిక్ ప్రస్థానం 'గుజరాత్ మోడల్ ఆఫ్ మేనేజింగ్ డిసెంట్' (భిన్నాభిప్రాయాలు, నిరసనలను అణచివేయడంలో గుజరాత్ విధానం)ను విశదం చేస్తుంది. ఒక ఉద్యమాన్ని రాజ్యాధికారంతో అణచివేసేందుకు మీరు ప్రయత్నించవచ్చు లేదా ఆ ఉద్యమ ప్రధాన నాయకులను అధికార రాజకీయ వ్యవస్థలో భాగస్వాములుగా చేసుకోవచ్చు. నిరసనకారుడు ఒక భాగస్వామిగా మారవచ్చు, ఆందోళనకారుడు అస్మదీయుడు కాగలడు. అయితే ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇప్పుడు ఎదుర్కోవలసిన ప్రశ్న-- బలవంతపెట్టడం లేదా కలుపుకుపోవడం, లేక ఆ రెండు పద్ధతుల కలగలుపుతో గుజరాత్‌ను పాలించిన రీతిలో విశాల భారత్‌ను పరిపాలించడం సాధ్యమేనా?ఢిల్లీలో ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకారులపై దమనకాండ ఆ సవాల్‌కు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసనలను భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు ముందస్తుగా సీజేపీ నిరసనకారులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలు నిరసన ప్రదేశానికి చేరకుండా అవరోధాలు కల్పించారు. వందలాది యువజనులను అదుపులోకి తీసుకుని తాత్కాలిక డిటెన్షన్ సెంటర్లకు తరలించారు. ఈ పరిణామాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు కూడా పోలీసు ప్రతాపాలకు గురయ్యారు. సాధారణంగా ద్వైధీభావంతో వ్యవహరించే సుప్రీంకోర్టు సైతం నిరసన తెలిపే స్వేచ్ఛ ఒక ప్రాథమిక హక్కు అని మరోసారి నొక్కి చెప్పిందంటే పోలీసులు వ్యవహరించిన తీరు ఎంత అప్రజాస్వామికంగా ఉన్నదో అర్థమవుతుంది. ప్రతిపక్షాల మరో అరాచక ఆందోళనను తాము ఎదుర్కొంటున్నట్టు మోదీ సర్కార్ విశ్వసించి ఉండవచ్చు. విపక్షాల నిరసనను పోలీసులతో అదుపుచేయవచ్చని, రాజకీయ దురుద్దేశాలతో ఆ నిరసనకు పూనుకున్నాయని కొట్టివేయవచ్చని కూడా పాలకులు భావించి ఉండవచ్చు. నిరసనల నిర్వాహకులను అరెస్ట్ చేయడం ద్వారా వాటి ప్రభావాన్ని నివారించవచ్చని వారు అనుకుని ఉండవచ్చు. అయితే ఆ అంచనా పూర్తిగా ప్రమాదకరమైన తప్పుడు ఆలోచనే. ఢిల్లీ పరిణామాలు ఈ విషయాన్నే ధ్రువపరుస్తున్నాయి.ఇది సీఏఏ (పౌరసత్వ చట్ట సవరణ) వ్యతిరేక ఆందోళన కాదు. ఆ సందర్భంలో నిరసనకారులను జాతి వ్యతిరేకులు అని అధికార వర్గాలు నిత్యం నిందించాయి. వారిలో ఒకరైన ఉమర్ ఖలీద్ 2020 నుంచి జైలులో ఉన్నాడు. ఇది మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమం కూడా కాదు. ఉద్యమించిన రైతులను ప్రభుత్వం తొలుత ప్రతిఘటించింది. వారిలో కొందరు ఖలిస్థానీలు అని కూడా ఆరోపించింది. అంతిమంగా నవంబర్ 2021లో ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవడం మోదీ సర్కార్‌కు అనివార్యమయింది. ఈ ఉదంతాలు అన్నీ ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వ సంసిద్ధతను తెలియజేశాయి. ప్రస్తుత ఉద్యమం విసురుతున్న సవాల్ స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకున్నదా లేదా అన్నది ఈ నాటి ఒక ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే ఇది కాంగ్రెస్, రాహుల్‌గాంధీ లేదా కొన్ని ప్రాంతీయ రాజకీయ పక్షాలతో వ్యవహరించడమంత తేలికైన విషయం కాదు, బీజేపీకి ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఉన్నది. గత పదేళ్లుగా ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలలో అప్రతిహతంగా గెలుస్తూ వస్తోంది.

# ఏసీబీ చిక్కిన కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

మేడ్చల్-మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌పై అక్రమ ఆస్తుల కేసు నమోదు మేడ్చల్-మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, శ్రీ అర్కపల్లి ఆంజనేయులు తన సర్వీసు కాలంలో అవినీతి పద్ధతులు, అక్రమ మార్గాల ద్వారా ఆస్తులను కూడగట్టుకున్నట్లు గుర్తించిన 'సిటీ రేంజ్-1' అధికారులు ఆయనపై అక్రమ ఆస్తుల కేసును నమోదు చేశారు. ఇది 'ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988' (2018 సవరణ చట్టం)లోని సెక్షన్ 13(1)(ఎ) మరియు 13(2) ప్రకారం శిక్షార్హమైన నేరం కావడంతో, ఆయన నివాసం, కార్యాలయం మరియు ఆయన బంధువులు, సన్నిహితులు, బినామీలకు చెందిన మరో 4 ప్రాంతాల్లో ప్రాథమిక సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభ్యమయ్యాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి: (1) సరూర్‌నగర్‌లోని లింగోజిగూడలో పాత ఇల్లు ఉన్న రెండు ప్లాట్లు (ప్రతిదీ 150 చదరపు గజాలు) - వీటి విలువ రూ. 30,00,000/-; (2) ఎల్.బి. నగర్, మన్సూంబాద్‌లోని 'సి.ఆర్. ఎన్‌క్లేవ్' (జ= జుఅఎశ్రీుఖజవ)లో 240 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న పాత ఇల్లు - దీని విలువ రూ. 40,00,000/-; (3) పేరురు గ్రామంలో 180 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణ దశలో ఉన్న ఇల్లు - దీని విలువ రూ. 50,00,000/-; (4) మిర్యాలగూడ సమీపంలోని హాలియాలో రెండు ఎకరాల వ్యవసాయ భూమి - దీని విలువ రూ. 80,00,000/-. అంతేకాకుండా, సదరు అధికారి మిర్యాలగూడలోని హాలియా ప్రాంతంలో మరికొన్ని వ్యవసాయ భూములను కూడా కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. పైన పేర్కొన్న ఆస్తుల మార్కెట్ విలువ, అధికారికంగా నమోదైన విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సోదాల సందర్భంగా రూ. 7,00,000/- నగదు, సుమారు రూ. 5,00,000/- విలువైన 60 తులాల బంగారు ఆభరణాలు, సుమారు రూ. 6,50,000/- విలువైన ఒక మారుతి విటారా బ్రెజ్జా (Maruti Vitara Brezza Zdi+ BSIV) కారు, మరియు రూ. 10,00,000/- విలువైన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదనపు ఆస్తుల కు సంబంధించి మరిన్ని వివరాలను ధృవీకరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది. గతంలో, 16.09.2026న మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న నిందితుడు , అధికారిక పనిని పూర్తి చేసేందుకు రూ. 8 లక్షలు డిమాండ్ చేసి, తన కింద పనిచేసే ఎస్.ఐ. డి. జ్ఞానేందర్ రెడ్డి ద్వారా రూ. 5 లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో, నిందితుడిని 17.09.2026న అరెస్టు చేసి, ఏసీబీ కోర్టు ముందు హాజరు పరచగా, ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ సెంట్రల్ జైలులో ఉన్నారు. ప్రస్తుత కేసులో, శ్రీ అర్కపల్లి ఆంజనేయులును 'పి.టి. వారెంట్' ద్వారా కోర్టు ముందు హాజరుపరచనున్నారు. నిందితుడికి చెందిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ. 2,28,50,000/- (రూపాయలు రెండు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల యాభై వేలు మాత్రమే)గా అంచనా వేయబడింది. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్: 1064. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు



తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (94404 46106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రధాన ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడింది. ఫిర్యాదు చేసే బాధితుల పేర్లు మరియు వివరాలను గోప్యంగా ఉంచుతారు. పి.ఆర్.ఓ. అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ, హైదరాబాద్.

# తెలంగాణా బీసీ వికాస్ సమితి మూసాపేట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా కందుకూరు హరిత నియామకం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ
అక్టోబర్ 17

తెలంగాణా బీసీ వికాస్ సమితి మూసాపేట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా కందుకూరు హరితను సైబర బాధ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చిలక ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదిగా అందచేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీసీ వికాస్ సమితి అధ్యక్షులు కూకట్పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే భాశెట్టి నర్సింగరావు మాట్లాడు తూ మన రాష్ట్రం లో బీసీ లు అత్యధికంగా 60% ఉన్నాము అందులో మహిళలు సగము ఉన్నారు కావున బీసీ ఉద్యమం లో మహిళలు ముందు ఉండాలని కోరారు, రాబోయే బీసీ రాజాం లో మహిళల పాత్ర ప్రాముఖ్యత ఉండబోతుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మానవ సేవా మాధవ



సేవా అధ్యక్షులు గోకర్ల లక్ష్మి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణా రవీందర్ గౌడ్, యాదిలాల్, కె, అరుణ, శాంతకుమారి, శేకుంతల, జ్యోతి, దేవి, పి, స్వామి, నాగిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు హరిత మాట్లాడు తూ నాకు. ఈ అవకాశం ఇచ్చినదుకు చిలక ప్రకాష్ ముదిరాజ్, మరియు భాశెట్టి నర్సింగరావు అన్న కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేశంపేట బీజేపీ మండల అధ్యక్ష పదవిపై కర్రెడ్ల నరేందర్ రెడ్డి ఆశలు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 17ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

కేశంపేట మండల బీజేపీ అధ్యక్ష పదవికి పార్టీ సీనియర్ నాయకుడు,క్రియాశీలక కార్యకర్త కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.ఎన్నో సంవత్సరాలుగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయన మండల అధ్యక్ష బాధ్యతలు చేపటాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బీజేపీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ,క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడంలో నరేందర్ రెడ్డి చురుకైన పాత్ర పోషిస్తున్నారు.గతంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలోనూ కీలకంగా వ్యవహరించి, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు తగిన గుర్తింపు,బాధ్యతలు కల్పించాలని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యత నిస్తూ, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకుల సేవలను గుర్తించాలని కోరుతున్నారు .మండల అధ్యక్షుడి ఎంపికలో పార్టీ కోసం చేసిన సేవలు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చూపిన చొరవ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో ఉన్న సంబంధాలు ,ప్రజల్లో ఉన్న గుర్తింపును పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నిబద్ధతకు గుర్తింపు.. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేనా? అన్న ఆసక్తి కేశంపేట మండల బీజేపీ శ్రేణుల్లో నెలకొంది.కర్రెడ్ల నరేందర్ రెడ్డికి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారా? అన్నది పార్టీ నాయకత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంది.పార్టీ కోసం



కష్టపడి పనిచేసే కార్యకర్తల సేవలను నాయకత్వం గుర్తించి తగిన బాధ్యతలు కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నాలుగో ఫేస్ లో శివ దల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి కి పూజలు

-2000 మందికి అన్నదానం కార్యక్రమం.
-ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా.

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ
అక్టోబర్ 17

కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని శివ దళ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మవారి కి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి అలాగే రెండువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా పాల్గొన్నారు అరోరా మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధల తో



అమ్మవారు విగ్రహాన్ని పెట్టి పూజలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు వారికి అమ్మవారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని తెలియజేశారు, వారితో పాటు రాజేష్ రాయ్, పాతూరి గోపి, కమిటీ సభ్యులు వినయ్, ఏవీకే, విశ్వ, సిద్దు, రహీం, రంజిత్, హరి, సాయి కిరణ్, తులసి రామ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో అంగరంగ వైభ వంగా బతుకమ్మ మహిళల ఆట పాటలతో మార్మోగిన వేడుకలు

-పాల్గొన్న ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య,బీర్ల అనిత.

తెహెల్కా న్యూస్ భువనగిరి 17-10-2026




యాదగిరిగుట్టపట్టణంలోమున్సి పల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భారత్ గౌడ్,కౌన్సిలర్ల,మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో బతుక మ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథు లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత హాజరైమహిళలతో కలిసి బతుక మ్మ సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదా యాలకు ప్రతీకగానిలిచే బతుక మ్మ పండుగను పురస్కరించుకు ని నిర్వహించిన ఈ వేడుక లు ఉత్సాహభరిత వాతా వరణంలో కొనసాగాయి.మహిళలు సంప్ర దాయ దుస్తులు ధరించి,రంగు రంగుల పూలతో బతుకమ్మల ను అందంగాఅలంకరించి వేడుక ల్లో పాల్గొన్నారు. బంజారా సంప్ర దాయ దుస్తులు ధరించిన మహి ళలు ప్రత్యేక ఆకర్షణగానిలిచారు తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో అందించిన ఇందిరమ్మ చీరల ను ధరించి మహిళలు వేడుకల్లో సందడి చేశారు. ఈసందర్భంగానిర్వహించిన సాం స్కృతిక కార్యక్రమాలు,నృత్యక ళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకుల ను విశేషంగా అలరించాయి. తెలంగాణ జానపద కళలు,సంప్ర దాయనృత్యాలు మహిళల ఆట పాటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. సుమారు 2,000 మంది మహిళలు ఈ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ వేడుకల్లో బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత మంచి చీరల ను మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ సం స్కృతి,సంప్రదాయాలకు బతుక మ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుం దని పేర్కొన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం,మహిళల ఐక్యత, ప్రకృతి పట్ల గౌరవాన్ని చాటిచెప్పే ఈ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపు కోవాలని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నా యకత్వంలోని ప్రజాపాలన ప్రభు త్వం మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధి, సాధికారతకు ప్రాధా న్యత నిస్తూ వివిధ పథకాలను అమలు చేస్తోందని ఆయన వివ రించారు. మహిళలకు ప్రభుత్వ పథ కాల ద్వారా ప్రయోజనాలు అందించడంతో పాటు వారి కుటు ంబాల అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను ప్రభుత్వం చేప డుతోం దని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నా మని పేర్కొ న్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగు తూ కుటుంబ,సామాజిక అభి వృద్ధిలో కీలక పాత్ర పోషించాల ని ఆకాంక్షించారు. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, సం తోషాన్ని పెంపొందించడం తో పాటు తెలంగాణ సంస్కృతి ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప వేదికగా నిలుస్తాయని పేర్కొన్నా రు.ఈ బతుకమ్మ వేడుకలు మ హిళల కోలాహలం, సంప్రదాయ నృత్యాలు,పూల బతుకమ్మల అందాలతో పండుగ వాతావర ణాన్ని సంతరించుకున్నాయి. సుమారు రెండు వేల మంది మ హిళల భాగస్వా మ్యంతో వేడుక లు ఉత్సాహంగా సాగాయి.

# తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల మరియు ఇందిరమ్మాయిల ప్రాసీ డింగ్స్ పంపిణీ చేసిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్

తెహెల్కా న్యూస్ భువనగిరి17-10-2026



గూడూరు గ్రామపంచాయతీ ఆ ధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్రం లో ప్రతి పేద కుటుంబానికి ఆత్మ గౌరవ ప్రతికైన రేషన్ కార్డును ప్రతి ఒక్కరి జేబులో ఉండే విధం గా స్మార్ట్ రేషన్ కార్డుగా మార్చి గుర్తింపునిచ్చిందని తెలియజే శారు.ఈ పదేళ్ల కాలంలోనూతన రేషన్ కార్డులు రాక,పిల్లల పేర్లు రేషన్ కార్డులో నమోదు కాక ప్రజ లు చాలా ఇబ్బందులు పడ్డారని తెలియజ ేశారు.కాంగ్రెస్ ప్రభు త్వం పేదవాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిందని,భువనగిరి నియో జకవర్గంలో ప్రతి పేదవాడు ఇల్లు లేకుండా ఉండకూడదని లక్ష్యం తో ఎమ్మెల్యే కుంభం అనిల్ కు మార్ రెడ్డి సహకారంతో నూత నంగా మూడు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేశామని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూనా సత్యనారాయణ,పాలక వర్గ సభ్యులు, తోరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్,దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్,కసగోని అ రుణ సత్యం గౌడ్,బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు, బింగి సంజయ్.గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,రాష్ట్ర యువజన నా యకులు గూడూరు నిఖిల్ రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయ కులు బద్దం వాసుదేవరెడ్డి,కాం గ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామపెద్దలు కుశంగాల దశ రథ,దొనకొండ శ్రీనివాస్,జేరిపో తుల బాలయ్య ఈసారపు కృష్ణ గౌడ్,జిపిఓ ఆఫీసర్ సుజాత, గ్రా మ కార్యదర్శి ఎండి నజీర్,గ్రామ పెద్దలు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషి మాత దేవాల యంలో అన్నప్రసాదం





తెహెల్కా న్యూస్ భువనగిరి17-10-2026

శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషి మాత దేవాల యంలో ఈరోజు అన్నప్రసాదము నకు సహకరించిన దాతలు భోగ శాంతి శివకుమార్ పుత్రిక భోగ మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదము చేయించడం జరిగింది. కూరగాయల దాత డొప్ప హరి కృష్ణ మంచినీళ్ల దాత ఇట్టబోయి న రాజు పోయడం జరిగింది. వారువారి కుటుంబసభ్యు లకు ఆభక్తాం జనేయ స్వామి కృపాక టాక్షాలుఆయు రారోగ్యం ఐశ్వ ర్యం కలగాలని కోరుకుంటూ. ఈ కార్యక్రమంలో పంతులు,దేవా లయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న –ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్,,అక్టోబర్ 17,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఎల్.బీ.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ నందు భవాని యూత్ వారి అమ్మవారిని దర్శిం చుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి 4వ ఫేస్ కాలనీ పట్ల ప్రభుత్వ చిన్నచూపు ఎందుకు? ప్రశ్నిస్తున్న జనసేన నాయకులు కొల్లా శంకర్



కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 17

కూకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్ వాసులు తీవ్రమైన నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఇక్కడి స్థానికుల పట్ల ప్రభుత్వం, అధికారుల వైఖరి ఎందుకు ఇంత చిన్నచూపుగా ఉందంటూ జనసేన నాయకులు కొల్లా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వీర్యంగా మారిన పార్కులు మొక్కలు పెరిగి, చెత్తాచెదారంతో పార్కులు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి, భయాందోళన కలిగిస్తున్న పాముల బెడద, కాలనీలో సరైన పారిశుద్ధ్యం లేకపోవడం, పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు ఇళ్లలోకి వస్తున్నాయి. రాత్రి సమయాల్లోనే కాకుండా పగటిపూట కూడా పాములు సంచరిస్తుండటంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. తాగుబో తులకు అడ్డాగాపి మారిన కార్ పాల్పడుతున్నారు గంజాయి, మద్యం విచ్చలవిడిగా సేవిస్తూ స్థానికులను, మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నా పట్టించుకునే వారే లేరు. రాత్రివేళల్లో పోలీసు గస్తీ పెంచాలని తెలియ జేసారు. తక్షణమే కెపిహెచ్బి 4వ ఫేస్ కాలనీ వాసుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆళ్ల నరేంద్ర (అడ్వాకెట్ ) వీరామహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణల ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన భేటీ



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 17

సర్, ఓటర్ల జాబితా సవరణల ప్రక్రియలో భాగంగా శెరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన మార్పులు, చేర్పులు మరియు ఇతర సమస్యల గురించి చర్చించడం జరిగింది. ప్రజలకు న్యాయం జరిగేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు ఓటర్ల జాబితా సవరణల ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన భేటీ లో శెరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కి తెలియజేశారు.

## రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 17 :తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ , ఉమాపతి , సతీష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి , అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు, వివిధ కాలనీల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ వారసత్వాన్ని భావితరాలకు అందించాలి-మంత్రి సీతక్క పిలుపు






-హైదరాబాద్ ప్రెస్ క్లబ్ బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క

హైదరాబాద్ ,అక్టోబర్ 17తెహెల్కా న్యూస్ :

పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప ఆస్తి, పండుగలు, సంప్రదాయాలు, ఆచారాలు సాంస్కృతిక విలువలు వంటి బతుకమ్మ వండుగను భావితరాలకు అందించాలని పంచాయతీరాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శుక్రవారం నాడు నిర్వహించిన బతకమ్మ పండుగ సంబరాలకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో బతుకమ్మ ఆడారు. తెలంగాణలో ఆడపడుచు ఇంటికి వచ్చిన సందర్భంగా ఇంటిల్లిపాది కాకుండా ఊరంతా తీరొక్క పూలతో బతుకమ్మలు చేసి ఆటపాటలతో సంప్రదాయాన్ని చాటుకుంటారని మంత్రి గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కు వరుసగా రెండవసారి తాను బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోషమని సీతక్క అన్నారు. మన పూర్వీకులు అందించిన ఈ బతుకమ్మ పండుగ సంబరాలను మరింత సంప్రదాయంగా జరుపుకోవాలని ఆమె తెలంగాణ ఆడపడుచులకు పిలుపు నిచ్చారు. బతుకమ్మ వంటి సంప్రదాయ వారసత్వాన్ని ముందు తరాలకు అందించాలన్న సీతక్క ఈ సందర్భంగా బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల,ఉపాధ్యక్షులు అత్తలూరి అరుణ, ఏ .రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, మర్యాద రమాదేవి, రచన ముడుంబై, ఎన్. శ్రీనివాసరెడ్డి, అశోక్ దయ్యాల, అమిత్ బట్టు , సైకాలజిస్ట్ డాక్టర్ ఛాయా లత సహా సీనియర్ మహిళా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు. మహిళా జర్నలిస్టుల తో సహా సీనియర్ మహిళా సభ్యులు ఆటపాటలతో ఈ బతుకమ్మ వేడుక ఉత్సాహంగా నిర్వహించారు.




# అమ్మవారి ప్రతి పేరులోనూ ఒక జీవితం ఉంది- ఒక సందేశం ఉంది- మనిషి ఎలా బతకాలో చెప్పే ఒక అర్థం ఉంది పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 17

దుర్గామాత అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.” దేవీ శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి గ్రామంలో కొలువైన రామాలయం, కేపీహెచ్బీ 9వ ఫేజ్ లలో ఏర్పాటు చేసిన పలు మండపాలని సందర్శించి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భక్తిశ్ర ద్ధలతో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి అని అన్నారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మ వారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్థించా నన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ల అధ్యక్షులు కావేటి నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, అరవింద్ రెడ్డి మాజీ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్, కొండల్ రెడ్డి, మల్లి యాదవ్, చైతన్య యాదవ్, అంజి రెడ్డి, పవన్, భార్గవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ డివిజన్ లో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 17 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్ డివిజన్ లోని హెచ్ఎంటీ కళ్యాణ మండపంలో కూన రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యం లో టీమ్ కె .ఆర్ .జి నిర్వహిస్తున్న దుర్గాదేవి పూజా కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు ( కె. కె. ఎం )ట్రస్ట్ అధినేత కూన శ్రీనివాస్ గౌడ్ వారి కుమారుడు కూన సాయి చరణ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న టీమ్ ( కె ఆర్ జి )సభ్యులను అభినందించారు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూన రవీందర్ గౌడ్, మురళి గౌడ్, జగన్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు కూన రాఘవేందర్ గౌడ్‌తో పాటు రాంబాటి, వీరిశెట్టి, లక్ష్మీనారాయణ, బిల్లా వెంకటేష్, శ్రీనివాస్ (చిలుక), రామ్ చౌదరి,జగన్, సతీష్, హరీష్, ధనరాజ్, వెంకటేష్, అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తా: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 17 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సర్వముఖాభివృద్ధే లక్ష్యం, మౌలిక వసతుల కల్పనే అభివృద్ధే లక్ష్యంగా సీఎంసీ కొంపల్లి సర్కిల్ విధాత్రి విల్లాస్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా విధాత్రి విల్లాస్ వాసులు మరియు సమీప కాలనీ వాసులు లో ప్రెషర్ తో త్రాగునీటి సరఫరా అవుతున్నందునా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొంపల్లి నుంచి విధాత్రి విల్లాస్ కి వచ్చే ప్రధాన రహదారిలో వీధి దీపాలు లేక కాలనీకి వచ్చే వారు చీకట్లలో తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, చీకట్లో ప్రధాన రహదారిలో ఇష్టం వచ్చినట్లు చెత్త వేసి వెళ్తున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా లో నీటి ప్రెషర్ ను పెంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా



చూడాలి. అదేవిధంగా వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలి. రాత్రి వేళల్లో చెత్తను డంప్ చేయకుండా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విధాత్రి విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కొంపల్లి మున్సిపల్ డీసీ లావణ్య, మాజీ చైర్మన్ సన్న కవితా శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, క్రిష్ణ సాగర్, షన్ను భాయ్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 17 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ పరిధిలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రుల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి దేవి నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని వారు శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ నర్సింహా రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డీసీసీ సభ్యులు రావూరి మౌళేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు వారాగాని వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నాయకులు టేకుల ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం, లక్ష్మణ్, ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్లతెహెల్కా న్యూస్

కోరుట్ల పట్టణ 14వ వార్డు కౌన్సిలర్ రెంజర్ల కళ్యాణి పిలుపుమేరకు 14వ వార్డులో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఎడ్ల జలజ రమేష్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు అన్నం అనిల్ జిందం లక్ష్మీనారాయణ ఎడ్ల రమేష్ వెంకటేష్ మేకల నర్సయ్య స్థానిక అవార్డు ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే మా లక్ష్యం

-దుర్గాదేవి మాత దర్శనం -- నూతన బోర్‌వెల్ ప్రారంభోత్సవం --

తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్.



ఎల్బీనగర్,,అక్టోబర్ 17,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్

నాగోల్ డివిజన్ పరిధిలోని రాజీవ్ స్వగృహ బ్లాక్ -ఏ లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మాతను దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందిన అనం తరం, రాజీవ్ స్వగృహ బ్లాక్- డి లో నూతన బోర్‌వెల్‌ను ప్రారంభించడం జరిగింది. రాజీవ్ స్వగృహ బ్లాక్-డి లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకు నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నిధుల ద్వారా రూ. 6 లక్షల వ్యయంతో నూతన బోర్‌వెల్ ఏర్పాటు చేయించి ప్రజలకు నీటి సమస్య నుంచి ఉపశమనం కల్పించే దిశగా కృషి చేయడం జరిగింది. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, జిఎస్ఐ డివిజన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి,బ్లాక్- డి వాసులు తుకారం, అనిల్ కుమార్, నరేందర్ రెడ్డి, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



నడిగూడెం ,అక్టోబర్ 17(తెహెల్కా న్యూస్

మండలంలోనిరామాపురం గ్రామం లో అంబేద్కర్ యువసేన ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ సుదీర్, మండల ఎస్ఐ తేజశ్వని, రామాపురం గ్రామ సర్పంచ్ బి. వెంకట రెడ్డి, ఉప సర్పంచ్ నాగార్జున కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అన్న దాన దాతలను కమిటీ సభ్యులను అభినందించారు.

## జర్నలిస్ట్ రఘు అకాల మృతి తీరని లోటు

-TUWJ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ



తెహెల్కా న్యూస్

తన ఆప్తమిత్రుడు, సీనియర్ పాత్రికేయుడు, RNA మీడియా సంస్థ చీఫ్ ఎడిటర్ అవ్వారి రఘు అకాల మృతి మీడియా రంగానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఖఖజెజీ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. శనివారం నాడు కోకాపేట లోని రఘు నివాసంలో మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళి అర్పించారు. రఘు తో తనకు మూడు దశాబ్దాల బంధం ఉందని, సాదాసీదా వ్యక్తిత్వం కలిగి ఉన్న ఆయన ఏ సంస్థలో పనిచేసినా, వృత్తి పట్ల తన నిబద్ధతను, అంకిత భావాన్ని ప్రదర్శించేవారని విరాహత్ గుర్తుచేసారు. ఈ సందర్భంగా రఘు కుటుంబాన్ని ఆయన ఓదార్చారు.

# జాతీయ క్రీడాకారిణులను ఘనంగా సత్కరించిన మల్కాజిగిరి ఎంపీ

# ఈటల రాజేందర్ భవిష్యత్తులో పూర్తి సహకారం అందిస్తామని భరోసా

హైదరాబాద్ : అక్టోబర్ 17 : తెహెల్కా న్యూస్



హైదరాబాద్: జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారిణులు కమలేష్ మోనిషా, ఎస్. రక్షిత మరియు వారి కోచ్ మమతలను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయ స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారిణుల వివరాలు: కమలేష్ మోనిషా (అమ్ముగూడ): నోయిడా వేదికగా సెప్టెంబర్ 18 నుండి 20, 2026 వరకు జరిగిన 'డబ్ల్యూపీసీ ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్-2026' పోటీల్లో 'టీన్-1' (67.5 కేజీల) విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఎస్. రక్షిత (కందిగూడ): ఇదే పోటీల్లో 'టీన్-3 డెడ్‌లిఫ్ట్' (82.5 కేజీల) విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి అరుదైన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా క్రీడాకారిణులను, వారి కోచ్ శ్రీమతి మమతను ఎంపీ ఈటల రాజేందర్ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ పేద కుటుంబాల నుంచి వచ్చి జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఈ క్రీడాకారిణుల ప్రతిభ అభినందనీయమన్నారు. వారికి రాబోయే శిక్షణ కోసం (కోచింగ్), భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నుండి తగిన ఆర్థిక సహాయం అందేలా స్వయంగా కేంద్ర క్రీడా మంత్రితో మాట్లాడతానని హామీనిచ్చారు. క్రీడాకారుల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ సంగోధి పరమేష్ కుమార్, మల్కాజిగిరి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కె. సుధాకర్, పూజారి ఎస్. మహేష్ కుమార్, మల్కాజిగిరి జిల్లా ఎస్సీ మోర్చా కోశాధికారి వెంకట్ జైసింహ, బీజేపీ సీనియర్ నాయకులు జె. కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పురోగతిఈ-సమ్మన్ల అమలుపై సమీక్ష సమావేశం

-కేసుల్లో నేర నిరూపణ శాతం పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలి. జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్.



తెహెల్కా న్యూస్ భువనగిరి 17-10-2026

యాదాద్రిభువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ అధ్యక్షతనభువ నగిరి డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో కోర్టు సమన్వయ సమావేశం నిర్వహించారు.రాజాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నింది తుడికి శిక్ష పడేలా సమర్థవంతం గా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూ టర్ కేశవ్ రెడ్డిని ఎస్పీ సన్మానిం చి అభినందించారు. అలాగే విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సీడీఓ వీరారెడ్డి ని అభినందించారు.అనంతరం పోలీస్ స్టేషన్ల వారీగా ఈ-సమ్మన్ల అమలు,ఈ-సాక్ష్యా నివేది కలు, సమన్ల అప్‌డేటింగ్, పెండింగ్‌లో ఉన్న సమన్ల వివ రాలు,కోర్టు కేసుల పురోగతిపై ఎస్పీ గారు సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న సమన్లను త్వ రితగతిన పరిష్కరించాలని,కోర్టు కేసుల్లో నేర నిరూపణ శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పా యింట్ బుక్స్‌ను క్రమం తప్పకుం డా పరిశీలించాలని,ఎంఓ నేరస్థ ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్య లు చేపడుతూ,పునరావృత నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారుల కు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారా యణ తో పాటుడీఎస్పీ లు,సీఐలు, ఎస్‌హెచ్ఓలు,టెక్ టీమ్ సిబ్బంది,సీడీఓలు,కోర్టు లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



కోరుట్లతెహెల్కా న్యూస్

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం ఆలయ కళ్యాణ మండపంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పో రేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు విచ్చేశారు ఈసందర్భంగా జగిత్యాల జిల్లా దేవాదాయ ఇన్స్పెక్టర్ రాజమౌలి నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ముఖ్య అతిథి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ వెంకటేశ్వర దేవాలయ నూతన అధ్య క్షులు కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు అనంతరం కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లో గల హనుమాన్ దేవాలయం నూతన కార్యవర్గ నియామక పత్రాలను అందజేశారు త్వరలోనే వారి ప్రమాణ స్వీకారం ఉంటుందని జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ అన్నం అనిల్ ఆడెపు మధు జిందం లక్ష్మీనారాయణ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎతిరాజం నర్సయ్య కార్యవర్గ సభ్యులు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయ్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహ చారి పలువురు పట్టణ ప్రముఖులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మోదీ పథకాలతో ఆకర్షితులై బీజేపీలో చేరుతున్న యువత - కండువాలు కప్పి ఆహ్వానించిన బొక్క నరసింహారెడ్డి



తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 17ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై దేశవ్యాప్తంగా యువత బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు,మెదక్ జిల్లా ఇన్‌చార్జి బొక్క నరసింహారెడ్డి అన్నారు. కందుకూరు గ్రామానికి చెందిన సురసాని ప్రశాంత్ రెడ్డి, సురసాని నరేందర్ రెడ్డి,సురసాని రాఘవేందర్ రెడ్డి బీజేపీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బొక్క నరసింహారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోం దని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, పాలనకు ఆకర్షితులై యువత పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కందుకూరు గ్రామంలో బీజేపీ బలోపేతానికి,పార్టీ ప్రతిష్ఠ పెంపునకు నూతనంగా చేరిన నాయకులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హెల్మెట్ దేవేందర్ రెడ్డి,సాద మల్లారెడ్డి,అనెగౌని అశోక్ గౌడ్,పున్న బిక్షపతి,అమరేందర్ రెడ్డి,బక్క మల్లేష్, ఏగ్గిడి సత్తయ్య,చిలకల రఘునందన్‌తో పాటు పలు వురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినెస్

## దుబాయ్‌లో జోయాలుక్కాస్ ని ‘జువెల్ ఆఫ్ జాయ్’ షోరూమ్




హైదరాబాద్: జువెలరీ రిటైలర్ జోయాలుక్కాస్.. దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్‌లో ‘జువెల్ ఆఫ్ జాయ్’ పేరుతో అతిపెద్ద జువెలరీ షోరూమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ నెల 18న ఈ షోరూమ్‌ను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) విదేశీ వాణిజ్య శాఖ మంత్రి థానీ బిన్ అహ్మద్ అల్ జైదీ అధికారికంగా ప్రారంభించనున్నట్లు జోయాలుక్కాస్ వెల్లడించింది. 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ పశ్చిమాసియాలో అతిపెద్దదని తెలిపింది. నాలుగు దశాబ్దాలుగా యూఏఈలో కార్యకలాపాలు సాగిస్తున్న జోయాలుక్కాస్ ఈ కొత్త షోరూమ్‌తో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుందని జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ జాయ్ అలుక్కాస్ తెలిపారు. అంతేకాకుండా అంతర్జాతీయంగా తమ స్థానా న్ని మరింత పటిష్ఠం చేస్తుందన్నారు. ప్రీమియం వీఐపీ లాంజ్‌తో పాటు వినియోగదారులకు అద్భుతమైన షా పింగ్ అనుభవాన్ని కల్పించేందుకు ఈ షోరూమ్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు జోయాలుక్కాస్ వెల్లడించింది.

## బ్యాంక్ ఎఫ్‌డీ కంటే పోస్టాఫీస్ స్కీమ్‌లోనే అధిక ఆదాయం.. నెలకు ఎంత తేడా అంటే?

స్థిరమైన, సురక్షితమైన నెలసరి ఆదాయాన్ని ఆశించే పెట్టుబడిదారులకు పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (వీఆర్ఏ) ప్రస్తుతం అత్యుత్తమ ఎంపికగా నిలుస్తోంది. ప్రముఖ బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఖీణ)తో పోలిస్తే, ఈ పథకంలో మదుపు చేయడం ద్వారా అధిక రాబడిని పొందవచ్చని తాజా విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. రూ. 9 లక్షల పెట్టుబడిపై పోస్టాఫీస్ వీఆర్ఏ ద్వారా నెలకు రూ. 5,550 ఆదాయం వస్తుండగా, అదే మొత్తంపై ఒక సాధారణ బ్యాంక్ ఖీణ ద్వారా సుమారు రూ. 4,875 మాత్రమే లభిస్తోంది.ప్రస్తుతం ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో, అనేకమంది తమ పెట్టుబడులను స్థిరమైన రాబడినిచ్చే పథకాల వైపు మళ్లిస్తున్నారు. ఈ క్రమంలో పోస్టాఫీస్ వీఆర్ఏ, బ్యాంక్ ఖీణల మధ్య తులనాత్మక పరిశీలన ప్రాధాన్యత సంతరించుకుంది. అక్టోబర్–డిసెంబర్ 2026 త్రైమాసికానికి గాను పోస్టాఫీస్ వీఆర్ఏ వడ్డీ రేటును ప్రభుత్వం 7.4 శాతంగా కొనసాగిస్తోంది. ఈ పథకం కింద రూ. 9 లక్షలు డిపాజిట్ చేస్తే, ఏడాదికి రూ. 66,600 వడ్డీ లభిస్తుంది. దీనిని నెలవారీ ప్రాతిపదికన చెల్లిస్తారు కాబట్టి, ఖాతాదారుడికి ప్రతినెలా రూ. 5,550 ఆదాయం అందుతుంది.మరోవైపు, ఒక సాధారణ బ్యాంకులో 6.5 శాతం వడ్డీ రేటుతో రూ. 9 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే, ఏడాదికి రూ. 58,500 వడ్డీ మాత్రమే వస్తుంది. అంటే నెలకు సుమారు రూ. 4,875 మాత్రమే లభిస్తుంది. ఈ లెక్కన, బ్యాంక్ ఖీణతో పోలిస్తే పోస్టాఫీస్ వీఆర్ఏ ద్వారా నెలకు రూ. 675, ఏడాదికి రూ. 8,100 అదనపు ఆదాయం పొందే వీలుంది. అయితే, ఈ రెండు పథకాల ద్వారా వచ్చే వడ్డీ ఆదాయంపై




పెట్టుబడిదారుడి ఆదాయపు పన్ను స్లాబ్ ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుందని గమనించాలి. పథకాల వివరాలు, నిబంధనలు పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ కాలపరిమితి ఐదేళ్లు. వ్యక్తిగత ఖాతాలో గరిష్ఠంగా రూ. 9 లక్షల వరకు, ఉమ్మడి ఖాతాలో రూ. 15 లక్షల వరకు డిపాజిట్ చేసే వెసులుబాటు ఉంది. ఏడాది గడిచిన తర్వాత అవసరమైతే డిపాజిట్‌ను వెనక్కి తీసుకునే అవకాశం ఉంది. అయితే, మూడేళ్లలోపు ఖాతాను మూసివేస్తే అసలు మొత్తంలో 2%, ఆ తర్వాత మెచ్యూరిటీ వరకు 1% పెనాల్టీ విధిస్తారు. బ్యాంక్ ఖీణల విషయానికి వస్తే, వడ్డీ రేట్లు బ్యాంకు, కాలపరిమితి, డిపాజిటర్ కేటగిరీని బట్టి మారుతుంటాయి.

## మళ్లీ భగ్గుమన్న ముడి చమురు ధరలు.. బ్యారెల్ 110 డాలర్లకు బ్రెంట్ క్రూడ్!

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరిగాయి. సరఫరా సమస్యలు త్వరలో తీరుతాయన్న ఆశలు సన్నగిల్లడంతో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్లకు చేరువైంది. మే నెల తర్వాత ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, రష్యా–ఉక్రెయిన్ మధ్య దాడులు చమురు సరఫరాపై ఆందోళనలను పెంచుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 109.69 డాలర్లకు చేరింది. గత ముగింపుతో పోలిస్తే ఇది 3.56 శాతం అధికం. అంతర్జాతీయంగా సరఫరా పరిస్థితులు బలహీనంగా ఉండటంతో ధరలు మరింత పెరుగుతాయన్న అంచనాలతో ట్రేడర్లు కొనుగోళ్లపై ఆసక్తి చూపుతున్నారు. సౌదీ అరేబియాపై ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతున్నాయి. మరోవైపు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు చేసుకుంటున్నాయి. రష్యాలోని ర్యాజాన్ చమురు శుద్ధి కర్మాగారంపై దాడి జరిగినట్లు వచ్చిన వార్తలతో అక్కడ కార్యకలాపాలు నిలిచిపోయినట్లు సమాచారం. ఈ పరిణామాలు చమురు సరఫరాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. రష్యా నిల్వల నుంచి వందల మిలియన్ల బ్యారెళ్ల డీజిల్ కొనుగోలుకు ప్రతిపాదించిన ఒప్పందాన్ని అడ్డుకునేందుకు అమెరికా చట్టసభ సభ్యులు శుక్రవారం బిల్లును ప్రవేశపెట్టారు. ఈ ఒప్పందం రష్యా యుద్ధానికి ఆర్థికంగా తోడ్పడుతుందన్న ఆందోళనను వారు వ్యక్తం చేశారు. మరోవైపు, నవంబర్ 3 ఎన్నికల తర్వాత ఇరాన్‌పై ‘మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్’ వినియోగించే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చలేదని న్యూస్‌మాక్స్




కథనం పేర్కొంది. 2026 డిసెంబరులో బ్రెంట్ క్రూడ్ ధర 90 డాలర్లకు చేరవచ్చని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. గతంలో వేసిన 85 డాలర్ల అంచనాను పెంచింది. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి చివర్లో బ్రెంట్ ధర సుమారు 70 డాలర్లుగా ఉంది. హర్మూజ్ జలసంధిలో రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో అది 125 డాలర్లకు పైగా ఎగసింది. ఆ తర్వాత తగ్గిన ధరలు ఇప్పుడు మళ్లీ 110 డాలర్ల స్థాయికి చేరువయ్యాయి.

# స్పోర్ట్స్

## వాన దెబ్బకు ఐదో టీ20 రద్దు.. భారత్-విండీస్ సిరీస్ ఇలా ముగిసింది!



భారత్, వెస్టిండీస్ మధ్య జరగాల్సిన నిర్ణయాత్మక ఐదో టీ20 మ్యాచ్‌కు వరుణుడు అడ్డుపడ్డాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా ఫలితం తేలకుండానే రద్దయింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో ముగిసింది. వర్షం అంతరాయం మధ్య కాసేపు సాగిన ఆటలో భారత బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించినా, చివరకు వరుణుడిదే పైచేయి అయింది.వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. టాస్ గెలిచిన వెస్టిండీస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (6), సంజు శాంసన్ (16) వేగంగా ఆడే ప్రయత్నంలో అవుటయ్యారు. ఇషాన్ కిషన్ (10 బంతుల్లో 30) మెరుపు దాడి చేశాడు. ఇషాన్ తన ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో అలరించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (14 బంతుల్లో 22) కూడా ధాటిగా ఆడడంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. భారత ఇన్నింగ్స్‌లో 7.4 ఓవర్ల వద్ద తిలక్ వర్మ (7) ఐదో వికెట్‌గా ఔటైన వెంటనే వర్షం మళ్లీ మొదలైంది. అప్పటికి జట్టు స్కోరు 118 పరుగులు. అంతకుముందు క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్ కేవలం 6 బంతుల్లోనే ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 24 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. విండీస్ బౌలర్లలో కీమో పాల్, షమార్ స్ప్రింగర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. వర్షం ఎంతకీ తెరిపివ్వకపోవడంతో, మైదానాన్ని సిద్ధం చేసేందుకు సిబ్బంది ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో అంపైర్లు ఇరుజట్ల కెప్టెన్లతో చర్చించి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. హోరా హోరీగా సాగుతుందని భావించిన సిరీస్ డిసైడర్ మ్యాచ్ ఇలా ముగియడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అనంతరం ఇరు జట్లు ట్రోఫీని పంచుకున్నాయి.

### భారత బౌలర్లూ మనుషులే.. విమర్శకులకు మోర్కెల్ గట్టి సమాధానం!




భారత బౌలర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వారికి అండగా నిలిచాడు. ప్రతి మ్యాచ్‌లోనూ బౌలర్లు అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆశించడం సరికాదన్నాడు. వరుస సిరీస్‌లు, ప్రయాణాలతో ఆటగాళ్లు మానసికంగా అలసిపోతున్నారని గుర్తుచేశాడు. వారి ప్రదర్శనను అంచనా వేసేటప్పుడు ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించాడు.వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌లో భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం బెంగళూరులో ఐదో టీ20కి ముందు మోర్కెల్ మీడియాతో మాట్లాడాడు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని తాను చదువుతానని చెప్పాడు. ఆటగాళ్ల మానసిక అలసటను చాలాసార్లు విస్మరిస్తున్నామని పేర్కొన్నాడు.వరుస మ్యాచ్‌లతో ఒత్తిడి భారత ఆటగాళ్లు ద్వైపాక్షిక సిరీస్‌లు, ఆసియా క్రీడలు, ఇతర కార్యక్రమాలతో బిజీగా గడుపుతున్నారని మోర్కెల్ వివరించాడు. ఆసియా క్రీడల్లో పాల్గొన్న కొందరు ఆటగాళ్లు నేరుగా వెస్టిండీస్ సిరీస్‌కు వచ్చారని చెప్పాడు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లి తిరిగి మ్యాచ్‌లకు సిద్ధమయ్యారని గుర్తుచేశాడు. సరిగ్గా నిద్రపోయి, శారీరకంగా కోలుకుని, మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే ఆటగాళ్లు తమ నైపుణ్యాలను మెరుగ్గా ప్రదర్శించగలరని అన్నాడు. ఇప్పుడు న్యూజిలాండ్ పర్యటన కూడా ముందుందని, అక్కడా షెడ్యూల్ బిజీగా ఉంటుందని తెలిపాడు.తప్పులు చేసినా అండగా ఉండాలి టీమిండియా కోసం బౌలర్లు ఇస్తున్న ప్రదర్శనను తాను గౌరవిస్తానని మోర్కెల్ చెప్పాడు. ఒక్కోసారి తప్పులు చేయడం, ఒక మ్యాచ్‌లో విఫలమవడం సహజమని అన్నాడు. ఆటగాళ్లపై ఉన్న మానసిక ఒత్తిడిని, అంచనాలను అర్థం చేసుకుని విమర్శలు చేయాలని సూచించాడు.

## జైస్వాల్‌కు అన్యాయం జరిగింది.. సెలక్టర్లపై అశ్విన్ అసంతృప్తి



భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌ను న్యూజి లాండ్ పర్యటనకు వన్డే జట్టు నుంచి తప్పించడంపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సెలక్టర్ల నిర్ణయం అన్యాయమని, దురదృష్టకరమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ సెలక్షన్ కమిటీ తీరును తప్పుబట్టారు. న్యూజిలాండ్ పర్యటనలో ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా చివరి రెండు మ్యాచ్‌లకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతినిచ్చారు. ఈ నేపథ్యంలో గిల్ స్థానం లో యశస్వి జైస్వాల్‌కు అవకాశం ఇచ్చి ఉండా ల్సిందని అశ్విన్ వాదించారు. “శుభ్‌మన్ గిల్ చివరి రెండు వన్డేలు ఆడకపోతే, ఆ స్థానం కచ్చితంగా యశస్వి జైస్వాల్‌కు దక్కాలి. ఇలా జరగడం చాలా దురదృష్టకరం” అని అశ్విన్ పేర్కొన్నారు.గత నాలుగు నెలలుగా జైస్వాల్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఏ ఫార్మాట్‌లోనూ మ్యాచ్ ఆడలేదని అశ్విన్ గుర్తుచేశారు. “ఒకప్పుడు అతను పరుగుల యం త్రంలా ఆడాడు. ఇలాంటి పరిస్థితులు ఆటగాడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ప్రతిభ వంతులైన ఆటగాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత టీమ్ మేనేజ్‌మెంట్, సెలక్టర్లపై ఉంటుంది” అని ఆయన హితవు పలికారు.అక్టోబర్ 22 నుంచి ప్రారం భమయ్యే న్యూజిలాండ్ పర్యటనలో భారత జట్టు ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. వన్డే జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన జైస్వాల్, టెస్టు సిరీస్‌కు మాత్రం ఎంపికయ్యాడు.

# ‘జనవరి 12 విడుదల’లో కీర్తి సురేశ్ పాత్ర ఇదే పుట్టినరోజున కీలక అప్‌డేట్!






విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న కొత్త సినిమా ‘జనవరి 12 విడుదల’. ఈ సినిమాలో కీర్తి సురేశ్ పోషిస్తున్న పాత్ర పేరును దర్శకుడు తాజాగా వెల్లడించారు. అక్టోబర్ 17న కీర్తి సురేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ.. సినిమాలో ఆమె ‘లతా రెడ్డి’గా కనిపించనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ‘ఎక్స్’ వేదికగా పంచుకున్నారు.కీర్తి సురేశ్‌లోని ప్రత్యేకమైన ఉత్సాహం, ఆప్యాయత, సహజమైన నటన ‘లతా రెడ్డి’ పాత్రకు మరింత అందాన్ని తీసుకొస్తాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఈ ప్రకటనతో సినిమాలో ఆమె పాత్ర ఎలా ఉండబోతోందనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరిగింది. ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా కీర్తి సురేశ్ నటిస్తుండగా, కల్యాణ్‌రామ్ సరసన కృతి శెట్టి కనిపించనున్నారు.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా సాగుతోంది. ఇటీవలే తమిళనాడులోని ఊటీలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించారు. అంతకుముందు మైసూరులో చిత్రీకరణ జరిపారు. అక్కడ నలుగురు ప్రధాన నటీనటులపై కీలక సన్నివేశాలతో పాటు ఓ పాటను కూడా తెరకెక్కించినట్లు సమాచారం. ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ నృత్య దర్శకత్వం వహించారు. ఆమె కొరియోగ్రఫీలో దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత భాగం కావడం ఆనందంగా ఉందని నటుడు శ్రీమాన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.ఈ చిత్రంలో వెంకటేశ్ లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల ఆయన సినీ ప్రయాణంలో 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. భారత సైన్యంలో పనిచేసే అధికారి, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు, బందీలను విడిపించే చర్చల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తిగా ఆయన పాత్రను పరిచయం చేశారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ సినిమాను సురేశ్ ప్రొడక్షన్స్ అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2027 సంక్రాంతి సందర్భంగా జనవరి 12న ఈ సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది.

# తెలుగులోనూ ‘జైలర్ 2’ ప్రభంజనం రిస్క్ ఫలితాన్నిచ్చిందన్న నాగవంశీ






సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన ‘జైలర్ 2’ చిత్రం తెలుగు రాష్ట్రాల్లోనూ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. గత ఏడాది సంచలనం సృష్టించిన ‘జైలర్’కు సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమాపై తాము పెట్టుకున్న నమ్మకం నిజమైందని, డిస్ట్రిబ్యూటర్లు సైతం సంతోషంగా ఉన్నారని ప్రముఖ నిర్మాత, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ అన్నారు. సినిమా విజయం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు.అక్టోబర్ 15న విడుదలైన ‘జైలర్ 2’ తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రానికి తెలుగు రాష్ట్రాల పంపిణీ హక్కులను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా నాగవంశీ మాట్లాడుతూ.. “ఈ మధ్య కాలంలో డిస్ట్రిబ్యూటర్లకు కమీషన్ రావడం చాలా అరుదుగా మారింది. ‘జైలర్ 2’ విషయంలోనూ మొదట అధిక ధరకు కొన్నామని కొందరు భయపడ్డారు. కానీ, తొలిరోజు సాయంత్రానికే వసూళ్లు చూసి కచ్చితంగా కమీషన్ వస్తుందని డిస్ట్రిబ్యూటర్లు ఆనందంగా ఉన్నారు. రజనీకాంత్, నెల్సన్, అనిరుధ్‌లను నమ్మి మేము చేసిన రిస్క్‌కు గొప్ప ప్రతిఫలం దక్కుతుండటం సంతోషంగా ఉంది” అని తెలిపారు. మీడియా అందించిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న నైజాం పంపిణీదారు మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ శశి మాట్లాడుతూ.. “సినిమాలోని యాక్షన్, వినోదం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. సితార సంస్థ మాకు నైజాం హక్కులు ఇవ్వడం ఆనందంగా ఉంది. నా అంచనా ప్రకారం, విజయదశమి నాటికే మేము బ్రేక్ ఈవెన్ సాధించి లాభాల బాట పడతాము. ఈ విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు” అని అన్నారు. ప్రస్తుతం ‘జైలర్ 2’ తెలుగు రాష్ట్రాల్లో విజయవంతంగా ప్రదర్శితమవుతూ పంపిణీదారులకు లాభాలు పంచుతోంది.

## బాలివుడ్ స్టార్ హీరోకు షాక్ అక్రమ కట్టడాల కూల్చివేత!

బాలీవుడ్ ప్రముఖ నటుడు అజయ్ దేవగణ్‌కు ‘బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్’ (బీఎంసీ) షాకిచ్చింది. ముంబైలోని జూహూ ప్రాంతంలో ఉన్న ఆయన బంగ్లాలో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ కొన్ని భాగాలను అధికారులు కూల్చివేశారు. నోటీసులు జారీ చేసినప్పటికీ పనులు కొనసాగించడంతో బీఎంసీ ఈ చర్యలు తీసుకుంది.వివరాల్లోకి వెళితే.. జూహూలోని కపోలే కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో 7,802 చదరపు అడుగుల విస్తీర్ణంలో అజయ్ దేవగణ్ బంగ్లా ఉంది. ఇందులో మున్సిపల్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అంతర్గత మార్పులు, కొత్త గోడల నిర్మాణం, కిటికీల మార్పులు వంటి పనులు చేపట్టారు. ఈ విషయం గుర్తించిన బీఎంసీ, ముంబై మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 354A కింద, పనులు వెంటనే ఆపాలని సెప్టెంబర్ 10న నోటీసులు జారీ చేసింది.అయితే, ఆ నోటీసులను బేఖాతరు చేస్తూ నిర్మాణ పనులు కొనసాగించడంతో అధికారులు శనివారం రంగంలోకి దిగారు. సుత్తితో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఇదిలా ఉండగా.. అజయ్ దేవగణ్ మరో వివాదంలోనూ చిక్కుకున్నారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com